# దుష్టబుద్ధి నక్క - కోడి - కుక్క

ఒక్క కాపువాని ఇంటి
కొక్క నక్క వచ్చెనూ.
గోడ మీద గూరుచున్న
కోడినచట జూచెనూ.
"ఏ విధమున దీని
నిపుడు మ్రింగవలయునూ",
అని తలంచి నక్క ఇట్టు
లనియె చేరి కోడితో,
"కోడి బావగారూ, మీకు
కుశలమా సమస్తమున్?
మిమ్ము జూడ వలయుననుచు
మిగుల గోరి వచ్చితిన్.
రండి, రండి, కౌగిలించు
కొండి మీ మరిదిని".
ఇట్లు నక్కమాయ మాట
లెన్నోయాడుచుండగా
గోడచాటునుండి పిన్న
కుక్క వచ్చి గ్రక్కునన్,
"ఇదిగో కౌగిలించుకొంటి,
నిదిగో" యనుచు చిటికలో
గొంతు కొరకి వైచి నేల
గూల్చె నక్క నప్పుడే.

Keywords: Nakka Kodi Kukka katha, Pillala Kathalu

www.maganti.org Vamsi M Maganti contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com